"[1]పరమమహాత్త్వసంపద గలయట్టి
కరవీరపుష్పముల్ గలియంగఁ గోసి,
శ్వేతున కొకపువ్వు సేతప్పి పడుదుఁ
బ్రీతితో [2]నీశ్వరార్పిత మన్నమాత్రఁ
[3]గావలుఁ డనక మోక్షం బిచ్చినట్టి
[4]చేవంతిపుష్పముల్ సెచ్చెరఁ గోసి,
చేతుల శివునందు నేతు లుట్టఁగ వి-
నీతులై పూన్ప దుర్జాతులనైన
ఖ్యాతులకెక్కఁ సజ్జాతులఁ జేయు
రీతులు గల [5]విరజాదులఁ గోసి,
ముక్కంటి పాదాబ్జముల [6]కర్థిఁ దమ్ము
నెక్కించుమనుజుల నిలఁ దమయట్ల
తెల్లంబు నిర్మలతేజిష్ణుఁ జేయు
మల్లికాపుష్పముల్ మాపటి కునిచి,
యాదటఁ దొలుమేన నంబార్ధదేహు
పాదాబ్జములఁ బూన్పఁ [7]బడయుదుఁ గీడు
జాతులనైనను సన్మతి నగ్ర
జాతులుగాఁ జేయు జాతులు డాఁచి,

౧. పరగు. ౨. దాశివా. 3. గాముకు. ౪. చేమంతి; సేవంతి. ౫. విరిజాతుల. ౬. కును. ౭. బడుదును.

హరుదయా[1]లతసుట్ట హర్షంబు వుట్ట
దివిఁ బ్రమథులు సూడ ధృతి [2]దులుకాడ
సవినయం బొంద ప్రసన్నత సెంద
వీరత్వ మొలయ నుదారత [3]వెలయ
ధీరత వెంపారఁ దేజంబు గూరఁ
బరసమయులు [4]వ్రాల బంధముల్ దూల
హరభక్తు లుప్పొంగ సురలు గలంగఁ
బండితయ్య నుతింపఁ బ్రత్యయం బింప
దండితనము వోల ధైర్యంబు సాల
భృత్యత సంధిల్ల బిరుదు వర్థిల్ల
సత్యంబు దనర నాశ్చర్యంబు [5]వొనర
నక్షయకీర్తి వాపక్షయమూర్తి
యక్షణంబునను [6]బ్రదక్షిణంబుగను
నడచె సద్భక్తులు నడచు తొల్లింటి
నడ యిట్టిదని చూప నడచినయట్లు
నడచె నీశ్వరుఁ బ్రసన్నత సేయఁ బూను
నడ యిట్టిదని చూప నడచినయట్లు
నడచె నద్వైతుల నడుదల మెట్టి

౧. రతులుట్ట. ౨. దొలు; మలు. 3. మె. ౪. గూ. ౫. లా.
౬. బ్రత్యక్షంబుగాను.

న ష్టైలవోదు నే నంబుజ[౧]నేత్రి
దిట్టవై యొల్లనితెఱఁగెల్లఁ జెప్పు
మొడఁబడుమొండేని నోగి నింకఁ బడసి
కుడువవేనియుఁ జేసికొను మొండెఁ దన్ను
గాదేని నిది యాదిగా మగవారి
నాదటఁ బిల్వ[౨]నేనని బాసఁ బల్కు
తక్కుము నీవిప్డు దతి మహాదేవి
యక్కవోలెను విషయ[3]భ్రాంతు లొండె
నరుదరుదనఁ దిలకవ్వచందమునఁ
బురుషత్వ మిప్పుడ ధరియింపు మొండె
నేల నిన్నియుఁ జెప్ప నింతులలోనఁ
దాలిమిగలభక్తురాలవేనియును
వీరచోడనిభంగి మారారిఁ గవయఁ
గోరెదేఁ బోదము దక్షారామమునకు
నూరక పొమ్మన్న నోడబడ నేను
గారణం[౪]బేమేనిఁ గలదేని యిట్లు
వోను నీవాదొండె నేనాదు నొండెఁ
గాన వేయునేల కమలాక్షి' యనుడు

౧. అన్ని వ్రాతప్రతులలోను 'నేత్రి.' ౨. వేనట. 3. భ్రాంతి దలిషా. ౪. బిదియునుగాదేని.

పట్టు, మోకాళ్లును బట్టుతలలును
ముడివెట్టి తనసీడఁ గడవంగఁబాఱి,
వడి నెండమావుల కడగాళ్లు గట్టఁ,
బాయక రెండుగాఁ బాఱెడు నీరు
[1]ప్రేయంగఁ, బులిజున్ను గోయనియమ్మ,
తా నార యొలువఁ, జట్రాతిపైఁ గ్రుంక,
నేనుంగు పురుషోమ, నిసుకత్రా[2]డ్వేన,
లలిగొన దిశలు దాలములు వాయింపఁ,
జెలఁగుచు[3] రోఁకటఁ జిగురులు గోయఁ,
గలి వెన్న[4]ఁ బుచ్చ, గొండలు దొంతి వేర్చ,
నిల మంచుఁ గుంచానఁ గొలువ, రేవగలు
సేయఁ, నాకసమునఁ జిత్రరూపములు
వ్రాయ, వాయువుఁబట్ట, వడగండ్ల గుండ్లు
గట్ట, వెన్నెలఁ[5]బ్రోవుగాఁ జేయఁ, జచ్చి
పుట్ట, నవ్వుడ నేర్చు బుద్ధుల ప్రోక
[6]గోలాసకత్తియ [7]గొరబన ప్రోడ
యాంజతల్లి దా నల్లుసిఁ జూచి

౧ ప్రేయఁబులిజున్నుగోగోయని. ౨. డ్వేయ. ౩. రోఁ కండ్ల. ౪. ర్వ్వ. ౫. గుంపు; గాయ; గోవు; గోపు; గోక; నేయ. ౬. గోలాటు. ౭. గాడ.

వినుడు సద్భక్తి "గాంతా కచప్రచయ"
యనుచు నుద్యత్కృతిఁ దై హారుమనం బలరఁ
బ్రస్తుతాలంకార బంధురమధుర
విస్తారమతి మల్హణస్తోత్ర మనఁగ
నస్వాష ముప్పదియాఱు శ్లోకములు
సెప్పినంతట మెచ్చి శివుఁడు మల్హణుని
లంజియచిలుకను లంజియతల్లి
లంజ నక్షణము కైలాసంబునకును
బ్రవిమల కనక దివ్యవిమానములను
భువనముల్ వొగడంగ బొందులతోన
కొనిపోవఁ జనిరి గావున హితలైన
వనితలబుద్ధులు వినుట హితంబు

కుమారపాల ఘూర్జరుని కథ

గణుతింప నట్టిల కఱకంఠు భక్తు
లణకించిపలికిన నదియ హితంబు ;
ఎట్లన్న వీరమాహేశ్వరాంకుండు
ఘట్టుండు దురితఘరట్టుండు ఘనుఁడు
వాలిత సద్భక్తిపరుఁడు గుమార
పాలఘూర్జరుఁ డను పార్థివేశ్వరుఁడు
వానందలీలమై న శ్లోక్యనాఁడు

చొక్కంబుగా నటు శోధించి రెండు
దిక్కులు కావట నొక్కొత్తు నెట్టి
చందనతరువుల కందువ కేఁగి
నందితంబై యొప్ప నాలుగుజాల
గంధంపుఁ జెక్క లాకాంతు మైఁ దెచ్చి
బంధించి ¹కావటి పక్కెల్లఁ జెరివి
పెల్లుగాఁగ నఖండబిల్వపత్త్రియు
మెల్లన శోధించి మృదుతరంబైన
సరసతరంబైన సురుచిరంబైన
పరిపూరితంబైన బంధురంబైన
నడులేతయై సువర్ణప్రాప్తమైన
కడివోనిదైన యకాఠిన్యమైన
కోమలంబైన యకుంఠితంబైన
యామోదకరమైన యనుపమంబైన
యచ్ఛిద్రమైన శుద్ధాత్మకంబైన
స్వచ్ఛతరంబైన సచ్ఛవియైన
జంతువర్జితమైన సమరసంబైన
యెంతయుసొంపైన ²యింపు డంబైన
యపరిమితంబైన యసమానమైన

---

౧. కావళ్లపక్కలం. ౨. యింషర; యింపప.

నరుఁడె యొక్కఁడపోవు టది యెట్టులనిన
బెరసిన యెనుబదివే లశ్వములకుఁ
బరపగు ముద్రాక్షపక్కెరల్ పూన్చి
చేరమరాయుండు శివపురంబునకు
భోరన మును దాఁడివోవఁడె యెగసి
దేవపాలికి సుఖస్థితి సామవేది
వోవఁడే [1]బత్తీసుపురములుఁ దాను
శివపురికేఁగఁడే భువి నరుల్ వొగడ
నవపురంబులుఁ దాను నలి హాలాయుధుఁడు
గోరి పిళ్లయనయనారి సొరంగ
యూరివారును దాను మారారియందు
వఱలంగఁ గొంచేడువాడలుఁ దానుఁ
జిలుతొండఁ డేఁగఁడే శివపురంబునకుఁ
గలయంగఁ బరిజనంబులుఁ దానుఁ జనఁడె
మలయురాష్ట్రయ్యాన మబహారుపురికిఁ
బండుగ నేయు సద్భక్తులుఁ దాను
వెండికొండకు మిరుమిండండు సనఁడె
[2](తాను నల్లుఁడు పుత్రి దరుణియుఁ జనఁడె

---

౧. 'బత్తీసు' అని వ్రాతప్రతులు, ముద్రితప్రతి; సంస్కృతానువాదములో 'ద్వాత్రింశత్'. ౨. కుండలీకరణము చేసిన రెండు పంక్తులకును సంస్కృతానువాదము లేదు.

కైకొంటినో యసంస్కారులు సేయు
పాకంబు, విడువనో భవుల సంసర్గ
నెగ్గులు ¹వట్టితినే జంగమముల
సిగ్గువట్టితినో గోష్ఠిప్రసంగముల
నాదటభక్తి శివాచార్యచర వి-
భేదంబుఁ జేసితినో దుర్నీతిఁ
జలుపనో గురుపరిచర్య లత్యర్థి
నిలుపనో గురునాథువలనఁ జిత్తంబు,
శిర మొగ్గనో గురుశ్రీపాదములకుఁ,
గరముమన్నింపనో గురుకులావళుల,
మఱవనో పూర్వజన్మము శివాజ్ఞలకు
వెఱవనో యవికలవిషయేంద్రియముల
కంటితినో యీశ్వరానర్పితంబుఁ
బంటించితినో వ్రతభాషలయెడలఁ
గని ప్రసాదావలంఘనముఁ జేసితినో
కొనుప్రసాదముఁ బల్కుదునో రుచులాని
తలఁచితినో యన్యదైవంబు మఱచి
వలచితినో భవవ్యాసంగమునకుఁ
బలికితినో తొట్రువడి యసత్యముల

---

౧. వల్కు.

ముసిఁడి చౌఁడయగారి ముద్దుమన్మఁడో
సురియచౌఁడయగారి పరిచారకుండో
కరికాలచోడని ¹కట్టున ²యాలవో
కక్కయ్యవాఁకిటి ³కాఁపులవాఁడో
చిక్కబసవరాజు శిష్యసంతతియొ
చీరాలదేవుని చెలికాఁడో, పండి
తారాధ్యదేవు నెయ్యంపుఁ బౌత్రుండో
తెలుఁగుజొమ్మయగారి తెఅవేఁటకాఁడో
కలకేత బ్రహ్మయ్యగారి ⁴భృత్యుండో
పోడ్డలబాచయ్య గుడ్డయో, నంబి
బిడ్డఁడో, ⁵నిమ్మవ్వ పెంపుడుఁ గొడుకో,
మేలేశు కేతయ్య ⁶కీలరువాఁడో,
మోళిగమారయ్య మూలబండరువో,
శంకరదాసయ్య లెంకయో, ⁷సుంకి
బంకయ్య లింగియో, ప్రభుఁ చెలికాఁడో,
చెన్నయ్యపన్నయో, చీరాలునంగ-
కున్నఁడో, కిన్నరు కొడుకో, సత్తేశు-

౧. కట్టువ; కట్టిన. ౨. యలుగో. 3. కావలి. ౪. పుత్రుండో. ౫. సంస్కృతానువాదములో 'అమ్మవ్వ' ౬. కిలరువు. ౭. సుంకె. ౮. ప్రశిష్యుండో; చిటికాఁడో; సంస్కృతానువాదములో 'స్నానప్రదాయకః'.

గొనిపోయెనో యెవ్వరును గానకుండ
బొమ్మలకని కొనిపోయిరో బాలు
రమ్మెయి నిమ్మెయి నాడుచుం గాంచి
యఱుతిపూసలకొల్కి కని పుచ్చికొనిగొ
వఱలం జేటలు విల్వవచ్చినవాడు
మెలంగువారలు భువి మెట్టిరో క్రుంగం
గలసిపోనూకిరో కసవుతోంగూడం
గ్రేవ నెండెడి ప్రత్తిగింజలం గలయ
భావింప కెత్తిన గోవులు దినెనొ
పెట్టినచోటనే పెంపేది ధూళి
వట్టియున్నదొ మును పరికింపలేము
ఇచ్చవేడ్కంగనె నీకిచ్చితి రసము
పుచ్చుకొనని పెట్టిపోయితే నాండు
నదియేల పెట్టితి వక్కడ ఘుటిక
యిదియేల యరసెద విప్పుడు వచ్చి
యెవరిచేతికి నిచ్చి తేలవచ్చితివి
యెవరి వేండెద విదియేల కలంగం
గొనినవార్గలిగిరా కోటీశ్వరైరి
యునిచినచోటన యుండె లేకుండె

